రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

హత్యాచారం కేసులో నిందితుడికి జీవితఖైదు

వికారాబాద్,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ దారుణ హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మంగళవారం తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాల ు జిల్లా ఎస్పీ వెల్లడించారు. 2024 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమద్ది గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం అయ్యింది. ఈ మేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్ఐ అనిత పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలు చేవెళ్ల గ్రామానికి చెందిన ఎర్రోల్ల అ నుసుజాగా గుర్తించారు. టెక్నికల్, శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబుగా గుర్తించి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి స్నేహామెహ్రా

ఈ కేసుకు సంబంధించి పక్కా ఆధారాలతో సంబంధిత దర్యాప్తు అధికారి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాల ు పరిశీలించిన జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి సిహెచ్.చంద్రకిషోర్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో జీవితకాల కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా,ఆధారాల చెరిపివేత కింద 7 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా, సొత్తు అపహరణ కింద 3 ఏళ్ల జైలు శిక్ష రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ.ఆంజనేయులు, టి. శ్రీ ను, ఎ.నాగరాజు, బి.భీమ్ కుమార్, ప్రస్తుత ఎస్.హెచ్.ఓ కె.రఘుకుమార్ లను ఎస్పీ అభిన

మిగతా 2లోర్టులో

రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారికి అన్నాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

ఆహా..కీసరగుట్ట సాంబ

కోటికోటి దండాలయా

వైభవంగా రథోత్సవం-భారీగా తరలివచ్చిన భక్తులు

నేటితో ముగియనున్న బ్రహోత్సవాలు

కీసర, ఫిబ్రవరి17, ప్రభాతవార్త : కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవరోజైన మంగళవారం స్వామి సన్నిధిలో వైద పండితులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పరమశివుడికి అన్నాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం రుద్ర హోమాన్ని నిర్వహించారు. అమావాస్య కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రదోషకాల పూజ, హరతి, మంత్రపుష్పం వైభవంగా సాగాయి. అనంతరం వసంతోత్సవం, పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. మరోవైపు ఆంజనేయ స్వామి దేవాలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. సోమవారం రాత్రి నిర్వహించిన రథోత్సవంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శివనామస్మరణతో భక్తులు రథాన్ని లాగుతూ శ్రీ రామలింగేశ్వస్వామిని ఊరేగించారు. కొండ దిగువన ఉన్న పార్కు సమీపంలోని విమాన రథోత్సవాన్ని ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ ప్రారంభించారు. తామర కొలను వరకు కొనసాగిన రథోత్సవంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. వేద విద్యార్థులు రథాంగ హోమం, దిష్టికుంభ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సుదాకర్‌రెడ్డి, సిఐ ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శివశంకర్, ఎస్‌లు, ట్రస్టుబోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగియనున్నాయి. దేవాలయంలో ఉదయం మహన్యాస రుద్రాభిషేకం అనంతరం క్షేత్రదిగ్బలి, పూర్ణాహుతి వేద పండితులు ఆశీర్వచనంతో ఉత్సవాలు ముగుస్తాయి.

పూర్ణాహుతి సమర్పిస్తున్న భక్తులు

ఆరుగాలం కష్టం

నీలపాలు

మర్పల్లిలో టమోటా తోటలు

పాతాళానికి పడిపోయిన టమోటా ధరలు

ఎకరానికి రూ.70 వేలు పెట్టుబడి

రైతుకు దక్కేది కిలోకి రూ.4

రవాణా ఖర్చులు కూడా రాక పంటను పారబోస్తున్న రైతులు

తరం మారినా.. కొత్త నాయకులు వచ్చినా ఆ కర్షకుల బతుకులు మారడం లేదు. పగలనకా.. రాత్రనకా కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే బతికేదెలా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

మర్పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : ఆరుగాలం శ్రమించి పండించిన టమోటా పంటకు ధరల్లేక రైతులు తల్లడిల్లిపోతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రాక అప్పుల పాలవుతున్నామని వాపోతున్నారు. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ... కొందరు రైతులు పంటను రోడ్లపక్కన పారబోస్తున్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో వందలాది ఎకరాలలో టమోటా వేశారు. ఎన్నో ఆశలతో పంట సాగు చేసిన రైతులకు తెంపిన కూలి సైతం రాక పోవడంతో సంతలో టమాటను పారవేస్తున్నారు. మండల పరిధిలోని ఓ రైతు ఎకరం పొలంలో టమోటా సాగు చేశాడు. కాపుకు వచ్చిన పంటను మార్కెట్‌కి తీసుకెళ్తే కేవలం కిలోకు ఐదు రూపాయలు ధర పలికింది. కనీసం ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కూడా రాలేదు. దీంతో టమాటా పంటను అమ్ముకుండానే మార్కెట్లోనే పడేసి వచ్చాడు.

పెట్టుబడి రాకపోకగా.. కనీసం రవాణా ఖర్చులు కూడా దక్కకపోవడంతో మర్పల్లి సంతలో టమోటా పంటను పారబోసి వెళ్లిపోయిన రైతులు

మొన్నటివరకు కిలో రూ.40 నుంచి రూ.50 వరకూ టమోటా ధరలుండగా ప్రస్తుతం కిలో 4 రూపాయలకు పడిపోయింది. 25 కిలోల బాక్సు రూ.100, రూ.150 చొప్పున ధర పలుకుతోంది. ప్రైవేటు మార్కెట్‌లో కిలో రూ.10 నుంచి 15 రూపాయలు చొప్పున వ్యాపారులు అమ్ముతున్నారు. మర్పల్లి మండలంలోని సిరిపూరం, వీర్లపల్లి, మర్పల్లి, పట్లూర్, బుచన్‌పల్లి ఖల్‌కోడా, పలు గ్రామాల్లో గ్రామాలలో ఎక్కువగా సాగవుతోంది. ఎకరం సాగు చేయాలంటే 60 నుండి 70 వేల వరకు పెట్టుబడి వస్తుందని, ఎకరాకు రూ. 7,000 నుండి 8,000వేల వరకూ టమోటా మొక్కలు పడుతాయని రైతులు చెప్పారు. బాక్స్‌కు కనీసం 400, 500వంద ధర ఉంటే కాస్త రాబడి వస్తుందని అంటున్నారు. పంటను మార్కెట్‌కు తరలించడానికి అయ్యే ఖర్చు కూడా తిరిగి రాకపోవడం వల్ల నష్టాలు మరింత పెరుగుతున్నాయి. ఒకవైపు ఎరువులు, విత్తనాలు, కార్మిక వ్యయం పెరుగుతుండగా, మరోవైపు ధరలు పడిపోవడం రైతులపై భారీ భారం మోపుతోంది. ఫలితంగా టమోటా సాగు చేసిన అనేక కుటుంబాలు అప్పుల బారిన పడే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సంక్షోభం గతంలో కూడా పలుమార్లు ఎదురైనా, ఈసారి పరిస్థితి మరింత తీవ్రమైందని రైతులు చెబుతున్నారు. టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో వ్యాపారులు కొనుగోళ్లు తగ్గించడంతో మార్కెట్లు స్తంభించిపోయాయి. రాత్రనకా కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే ఆ రైతు ఎలా బతకాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.

నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

ఎన్నో ఆశలతో టమోటా సాగుచేశా. గిట్టుబాటు ధర రావడంలేదు. ఎకరాకు రూ.70 వేలు పైగా ఖర్చు అయింది. పంట కోసి మార్కెట్ పంపితే బాక్స్ రూ.150 నుండి రూ. 200 మాత్రమే ధర వచ్చింది. కూలీ ఖర్చులు కూడా రాలేదు. ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

– నర్సింలు, మర్పల్లి

పగ్గాలు పట్టి..పనుల బాట

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కొత్త పాలకవర్గం

షాద్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : కొత్త పాలకులు వార్డుల వారీగా సరికొత్త వెలుగులకు రెండో రోజు నుంచే శ్రీకారం చుట్టారు. సోమ వారం ప్రమాణ స్వీకారం చేసిన మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందెమోహన్ పట్టణంలోని 18వ వార్డులో కౌన్సిలర్ జమాల్ పూర్ సంతోష్ బాయి చందూలాల్ విజ్ఞప్తి మేరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అక్కడ ముస్లింలు ప్రార్థనలు జరుపుకునే నూర్ మజీద్ వద్ద చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో, అదేవిధంగా మున్సిపాలిటీ నిధులను వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వార్డులోను చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, సుధీర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గన్నోజు రాజలింగం, శివయ్య, మేడిపల్లి నరసింహ చారి, ప్రకాష్ చారి, జమాల్ పూర్ శివ, దుర్గేష్, మల్కాపురం రవి, శ్రావణ్, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ పట్టణంలో ఇటీవల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన నాయకుడిని అభినందించేందుకు వీర్లపల్లి గ్రామ యువత ముందుకు వచ్చిం ది. ఈ సందర్భంగా షాద్‌నగర్ యువ నాయకుడు అందే మోహన్ అన్నను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి యువతకు చెందిన అబ్దుల్ సాజిద్, చిందం శివ, కాశిగారి రవి, శ్రీనివాస్, గణేష్, ప్రకాశ్, చిరుత తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్, వస్‌చైర్మన్

ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు, పోలీసుల అదుపులో ఉన్న యాదయ్య

ఉదయం నుంచి

హైడ్రామా

ఇబ్రహింపట్నంలో చైర్మన్ ఎన్నికపై వీడని ప్రతిష్టంభన

స్టే ఆర్డర్ వచ్చిందని ప్రచారం

ఎన్నిక నిర్వహించాలని బిఆర్ఎస్ ఆందోళన

అజ్ఞాతం నుంచి బయటకు వచ్చిన బిఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరి

కిడ్నాప్ ఆరోపణలు అవాస్తవమని వెల్లడి

అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నానని వివరణ

అదుపులోకి తీసుకున్న పోలీసులు

నేడు హైకోర్టులో హాజరు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక వ్యవహారం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఉదయం నుంచి సాగుతున్న హైడ్రామా సాయంత్రం అవుతున్నా ఒక కొలిక్కి రాకపోవడంతో అటు నాయకుల్లో, ఇటు ప్రజల్లో ఉత్కంఠ పతాక

మిగతా 2లో

దుమ్ములేపిన లేడీ లీడర్స్

ఎల్లంపేట మున్సిపల్ పాలనలో నారీముణుల ఆధిపత్యం

24 వార్డుల్లో 15 మంది మహిళలు

బిఆర్ఎస్ నుంచి ఏడుగురు, బిజెపి నుంచి నలుగురు, కాంగ్రెస్ నుంచి నలుగురు

మేడ్చల్, ఫిబ్రవరి 17. ప్రభాతవార్త : ఎల్లంపేట మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికలు విభిన్నంగా మారాయి. 24 వార్డులకు జరిగిన ఎన్నికల పోటీలో రాజకీయ సమీకరణాల ఆసక్తి కన్నా మహిళల పాత్ర అధిక ప్రాధాన్యతను సంతరించుకుంది. మున్సిపల పాలకవర్గంలో మహిళా శక్తి ప్రాబల్యం పెరిగి రాజకీయంగా ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. 24 వార్డుల్లో 15 మంది మహిళలు, 9 మంది పురుషులు గెలుపొందారు. మున్సిపల్ కౌన్సిల్‌లో మహిళలే మెజార్టీగా నిలిచారు. కేవలం సంఖ్య పరంగా కాకుండ రాజకీయ అవగాహన, భాగస్వామ్యంలో వచ్చిన మార్పును ప్రతిబింబిస్తోంది. మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో అధిక సంఖ్యలో మహిళలు పోటీలో నిలిచి గెలిచారు. పార్టీల వారిగా కౌన్సిలర్లు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 12 మంది కౌన్సిలర్లు గెలిచి అత్యధిక మెజార్టీ సీట్లను గెలుచుకున్నా మ్యాజిక్ నెంబర్ 13ను చేరుకోలేకపోయింది. దీంతో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునే పరిస్థితి రాలేదు. కాంగ్రెస్ 8 సీట్లు సాధించి కట్టిపోటీ ఇచ్చింది. బీజేపీ నాలుగు స్థానాల్లో గెలువగా ఆ సీట్లే రాజకీయ సమీకరణాల్లో కీలకంగా మారాయి. బీజేపీ నుండి గెలిచిన నలుగురు మహిళలే కావడం విశేషం. అదే విధంగా 12 మంది ఉన్న బీఆర్ఎస్ ఏడుగురు మహిళటు, 8 మంది ఉన్న కాంగ్రెస్‌లో నలుగురు మహిళలే ఉన్నారు.

12 మంది ఉన్న బీఆర్ఎస్‌లో ఏడు మంది మహిళా కౌన్సిలర్లు లావుడియా శ్రీదేవి, మాలోత్ రజిత, ఓరుగంటి శ్రీలత, గోషిక అఖిల, దుడ్డు కల్పన, కత్తి వరలక్ష్మీ, సద్ది నిషితలు ఉండగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న 8 మందిలో నలుగురు మహిళా కౌన్సిలర్లు మామిండ్ల బాలమణి, గూడూరు విజయలక్ష్మీ, మాలోత్ శాంతి, సునవత్ పార్వతిలు ఉన్నారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి

వైస్‌చైర్మన్ మేకల రజిత

ముఖ్యంగా స్థానికంగా బలమైన నాయకుడిగా పేరున్న రాజమల్లారెడ్డి ఓడిపోవడం రాజకీయ సమీకరణాలను మార్చేసింది. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాలు గౌడ్ విజయం స్థానిక రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.

వైస్ చైర్మన్ పదవి ఆశించిన వారు ఓటమి చవిచూడగా, బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు పలుకిన నేపథ్యంలో మహిళా చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ పదవి కూడా మహిళకే దక్కింది. మున్సిపల్ కౌన్సిల్‌లో మహిళలు 15 మంది ఉండగా చైర్మన్, వైస్ చైర్మన్ మహిళలే కావడంతో మున్సిపల్ పాలనలో మెజార్టీగా మహిళల పాత్ర పెరిగింది. దీంతో సామాజిక అంశాలు, శుభ్రత, ఆరోగ్యం, తాగనీటి సమస్యలు, మహిళా భద్రత వంటి విషయాలు మరింత ప్రాధాన్యం లభించే అవకాశంతో పాటు చర్యలు, తీర్మాణాలు, అభివృద్ధి ప్రణాళికలు మరింత సమగ్ర దృష్టితో అమలయ్యే అవకాశం ఉందనే చర్చ కొనసాగుతున్నది. ఎల్లంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు ఒక సాధారణ రాజకీయ పోటీగా కాకుండా మహిళా పరిపాలన బాధ్యతగా మారింది. మహిళా ఆధిక్య కౌన్సిల్ పట్టణాభివృద్ధి దిశగా పాలన ఎలా సాగుతుందోనని ప్రజలకు ఆసక్తిగా మారింది, రాజకీయ సమీకరణాలు ఎలా ఉన్నా ఎల్లంపేట మున్సిపాలిటీలో మహిళల ఆధిపత్యం ఏర్పడింది.

అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష, వైస్ చైర్మన్ మాలతి

మూడుచింతపల్లి వైస్‌చైర్మన్ శశిరేఖ

మూడింటిలోనూ కీలక పదవులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లాలో జరిగిన మూడు మున్సిపాల్టీల ఎన్నికల్లో ఐదుగురు మహిళలకు కీలక పదవులు దక్కటం చారిత్రాత్మకంగా చెప్పవచ్చు. ఇద్దరు మహిళలు రిజర్వేషన్లతో ఎన్నికల్లో చైర్మన్ పదవులు పొందగా, వైస్‌చైర్మన్ పదవులకు రిజర్వేషన్ లేకున్నా ఎన్నికల నేపథ్యంలో ముగ్గురు మహిళలు అనుకోకుండానే వైస్‌చైర్మన్ పదవులు జిల్లాలో సభ్యుల మద్దతుతో దక్కించుకున్నారు. ఈ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికల్లో బిజెపి సభ్యుల ఓట్లు కీలకంగా మారాయి. అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్‌గా కంటం శిరీషకృష్ణారెడ్డి (జనరల్–మహిళ–కాంగ్రెస్) ఎన్నిక కావటం, అదే విధంగా మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా కన్‌రెడ్డి మాలతి (బిజెపి) ఎన్నికయ్యారు. అయితే బిజెపి సభ్యులు ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్‌కు మద్దతు ఇవ్వటంతో బిజెపికి వైస్‌చైర్మన్ పదవి వరించించటం అందులో మహిళనే ఎన్నిక కావటం విశేషంగ చెప్పవచ్చు. ఇక మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో బిఆర్ఎస్ నుంచి మెజార్టీ సభ్యులు ఉన్నా బిజెపి సభ్యురాలు కూడ మద్దతు దక్కటంతో వైస్‌చైర్మన్‌గా మొర్సుబాయి శశిరేఖ (బిఆర్ఎస్) ఎన్నికయ్యారు. ఆ మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్‌గా జాము రవి(బిఆర్ఎస్) ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇక ఎల్లంపేట్ మున్సిపాల్టీలో బిఆర్ఎస్‌కు చెందిన లావుద్య శ్రీదేవి (ఎస్టీ–మహిళ) మెజార్టీ బిఆర్ఎస్ సభ్యులతో పాటు బిజెపి సభ్యులు నలుగురి మద్దతుతో శ్రీదేవి చైర్మన్‌గా ఎన్నిక కావటం జరిగింది. ఇక వైస్‌చైర్మన్‌గా బిజెపికి చెందిన మేకల రజిత బిఆర్ఎస్,బిజెపి సభ్యుల మద్దతుతో గెలుపొందారు. మూడు మున్సిపల్ ఎన్నికల్లో

మిగతా 2లో

యాదయ్యను అభినందిస్తున్న సిఎం రెవంత్‌రెడ్డి

శభాష్ యాదన్న

చేవెళ్ల ఎమ్మెల్యేకు సిఎం అభినందనలు

చేవెళ్ల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : చేవెళ్ల నియోజకవర్గంలోని ముడు మున్సిపల్ చైర్మన్‌లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేందుకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషి అభినందనీయమని, శభాష్ యాదన్న అంటూ సిఎం రెవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం సిఎం రెవంత్‌రెడ్డిని చేవెళ్ల యాదయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రెవంత్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలీటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చైర్మన్‌లుగా గెలిపించుకున్నందుకు ప్రత్యేకంగా దన్యావాదాలు తెలిపారు.

చేవెళ్ల నియోజకవర్గం అంటేనే యాదన్న....యాదన్న అంటేనే చేవెళ్ల నియోజకవర్గం అన్నట్లు తయారైందని, మూడు మున్సిపాలీటీలకు ప్రభుత్వం అన్ని విదాలుగా సహకారం అందిస్తుందన్నారు. మున్సిపాలీటీల అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేస్తామని సిఎం రెవంత్‌రెడ్డి హామి ఇచ్చారు.

మూడింటిలోనూ కీలక పదవులు

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు ఐదుగురు కీలకపదవుల్లో రాణించారు. రిజర్వేషన్లతో ఇద్దరికి అలియాబాద్‌లో,ఎల్లంపేట్‌లో చైర్మన్ల పదవులను దక్కించుకోగా, అను కోకుండానే వైస్‌చైర్మన్‌లుగా ఆ మూడు మున్సిపాల్టీల్లో మహిళలే గెలుపొందారు. ఈ విషయం జిల్లాలో చర్చనీయాంశంగ మారింది. ఇదీ ఇలా ఉండగా ప్రతి మున్సిపాల్టీలో వార్డులకు 50శాతం రిజర్వేషన్లతో మహిళలు గెలుపొందటం జరిగిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళలు రాజకీయంగా సమానంగా నిలుస్తున్నారు.

సాయిరెడ్డిగూడలో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తదితరులు

బండలాగుడు పోటీలు ప్రారంభం

షాబాద్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త): షాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయితీకి అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడ గ్రామంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ ప్రారంభించారు. అంతకు ముందు మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డీసీసీ ప్రధానకార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, సర్పంచులు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అశోక్, రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, నాయకులు యాదయ్య, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, నర్సింహులుగౌడ్, కిషోర్, లింగం, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న హైతాబాద్ గ్రామస్తులు

కాంగ్రెస్‌తోనే అందరికీ సమన్యాయం

షాబాద్, ఫిబ్రవరి 17(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం చేకూరుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైతాబాద్ గ్రామానికి చెందిన 15 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జరిగిన మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మ్రోగిందని, వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు దశల వారిగా అమలు చేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మీ క్రింద 200 యూనిట్ల విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, సర్పంచులు శాంతమ్మయాదయ్య, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, ఖాజామియాపటేల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులుగౌడ్, జహంగీర్, శ్రీరాములు, నర్సింహారెడ్డి, గౌస్పష, సుబాష్ రెడ్డి, కిషోర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

రాములు కుటుంబానికి అండగా ఉంటాం

షాబాద్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త): జర్నలిస్టు రాములు కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్, రాష్ట్ర హాకీ అసోసియేషన్ ఆధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అన్నారు. ఇటీవలే గుండెపోటుతో మృతి చెందిన షాబాద్ ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరి రాములు సం స్మరణ సభ మంగళవారం షాబాద్లో ఎంఎస్ గార్డెన్ లో షాబాద్ జర్నలిస్టు సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. జర్నలిస్టుల యూనిన్, పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాల ఆద్వర్యంలో అతడి కుటుంబ సభ్యులకు రూ.8 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై అనేక కథనాలు రాస్తూ చైతన్యం తీసుకువచ్చే వాడన్నారు. రాములు మృతి చాలా భాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేశమోళ్ల అంజనేయులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య. టీయూడబ్లూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సలీం, చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు రెడ్లమోని యాదయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షుడు మద్దూరి పాండు, బీజేపీ మండల అధ్యక్షుడు మాణయ్య. పీఆర్టీయూ నాయకులు, కుల సంఘాల నాయకులు, ఆయన కుటుంబ సభ్యులు అలవేలు, వంశీ, సాయి, షాబాద్, చేవెళ్ల, మొలు నాబాద్ జర్నలిస్టులు పాల్గొ న్నారు.

నిందితునికి జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్, సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్.నరేందర్, జి.మాణిక్ ప్రభు, లైజన్ ఆఫీసర్ ఎస్.నిరంజన్ లను ఎస్పీ అభినందించారు.

సిఎం నివాసానికి సమీపంలో చైన్‌స్నాచింగ్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో చైన్ స్నాచింగ్ సంఘటన చోటుచేసు కొంది. బైక్‌పై వచ్చిన ఒక యువజంట ఈ స్నాచింగ్‌కు పాల్పడటం గమ నార్హం. వివరాల్లోకి వెళితే.. మాదాపూర్ కావూరిహిల్స్‌లోని ఒక పీజీ హాస్టల్‌లో నివసించే సాఫ్టవేర్ ఉద్యోగిని అయిన కడపల మానస(27) మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయానికి వెళ్లింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 39లోని వర్టిక్స్ సొల్యుషన్స్‌కు వెళ్లేందుకు రో డ్ నంబరు 44లో ఆర్‌టీవీ సమీపంలో నడుచుకుంటూ వెళ్తుంది. దాదాపు 9.30 గంటల ప్రాంతంలో ఒక బైకుపై ఎదురుగా వచ్చిన జంట ఆమె మెడలోని బంగారు గొలుసును తెంపుకొని అక్కడి నుంచి పరారైంది. కాగా బైకును యువకుడు నడుపుతుండగా బైకు వెనుక యువతి కూర్చొని ఈ గొలుసు స్నాచింగ్‌కు పాల్పడినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి అతి సమీపంలో ఈ స్నాచింగ్ జరగడంతో నిందితులను పట్టుకొనేందుకు పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

గేటు పడితే అష్టదిగ్బంధనమే

రహదారి సౌకర్యంలేని మర్పల్లి

రైల్వే పట్టాల పక్కనుంచి వెళ్లాల్సిందే..
రిపేర్ల పేరుతో మూడురోజులు గేట్లు మూసివేత
స్తంభించిపోయిన రాకపోకలు
మండల కేంద్రానికి ప్రత్యామ్నాయ
మార్గంపై ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం
ఫైఓవర్ నిర్మిస్తేనే శాశ్వత పరిష్కార మంటున్న స్థానికులు
నిధులు మంజూరుకు కృషి చేయాలని డిమాండ్

మర్పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: పేరుకే మండల కేంద్రం.. బాహ్య ప్రపంచంలోకి వెళ్లాలంటే సరైన రహదారి లేదు. మర్పల్లి నుంచి బయటికి వెళ్లాలన్నా... గ్రామంలోకి రావాలన్నా రైల్వే ట్రాక్ దాటాల్సిందే. రైళ్ల రాకపోకలప్పుడు గేటు వేస్తుంటారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సిన వారు గేటు తెరిచే వరకూ నిరీక్షించాల్సిందే. ఇదీ ఇక్కడి ప్రజలు రోజు వారీ ఎదుర్కొంటున్న సమస్య. అయితే అడపాదడపా అసలు ఈ రైల్వే గేటును రోజుల తరబడి మూసి వేస్తుంటారు. అప్పుడు ఇక్కడి ప్రజల అవస్థలు వర్ణనాతీతం. ఇటీవల రిపేర్ల పేరుతో రైల్వేశాఖ చర్యల ఫలితంగా మర్పల్లి వాసులు అష్టదిగ్బంధనానికి గురయ్యారు. రైల్వే లైను మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం నుంచి గేటు బంద్ చేశారు. పనులు మూడు రోజులు సాగుతాయని రైల్వే అధికారులు ప్రకటించారు. అంటే సోమవారం సాయంత్రం వరకూ రైల్వే గేటు తెరుచుకోలేదు.

మండల కేంద్రానికి ఉన్న ఏకైక రహదారి మార్గం ఇదే అవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మర్పల్లి మండల కేంద్రంగా ఉండటంతో పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఇక్కడ పనిచేసే సిబ్బంది, అధికారులు ఎక్కువ మంది బయట ప్రాంతంలోనే మకాం ఉండి నిత్యం ఇక్కడికి రాకపోకలు చేస్తున్నారు. మండలంలోని భుచన్‌పల్లి, కల్ఖోడా, కోట్‌పల్లి బంట్వారం, తొర్మామిడి తదితర గ్రామాల నుంచి విద్యార్థులు నిత్యం మర్పల్లి రావాలి. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మర్పల్లిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి వెళ్తూ ఉంటారు. ఈ నేథ్యంలో మండల కేంద్రానికి ఉన్న ఒకే ఒక్క రోడ్డు మార్గాన్ని మూసివేయడంతో రాకపోకలకు ప్రత్యామ్నాయం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రానికి వచ్చే ఆర్టీసీ సర్వీసులు నిలిచి పో యాయి. ఉద్యోగులు. విద్యార్థులు, ప్రయాణికులు ప్రైవేటు వాహనాల కోసం నిరీక్షించాల్సి వచ్చింది. హైదరాబాద్, వికారాబాద్ జహీరాబాద్, సంగారెడ్డి, పలు నగరాల నుండి వచ్చే బస్సులు గేటు వద్ద నుండి తిరిగి వెళ్లిపోవడంతో మండ లంలోని భుచన్‌పల్లి, కల్ఖోడా, కోట్‌పల్లి బంట్వారం, తొర్మామిడి, పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరమ్మతులు జరిగిన ప్రతి సారీ ఇదే పరిస్థితి ఏర్పడుతోందని మండల కేంద్రానికి మరో దారి లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని స్థానికులు చెబుతున్నారు. తరచుగా ఉత్పన్నమవుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడటంలో అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికారులు చొరవ చేయటంలేదని గ్రామస్తులు మండి పడుతున్నారు.

గతంలో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించాలని చేసిన ప్రతిపాదనలు విఫలమయ్యాయి. కొంతదూరం భూగర్భమార్గాన్ని తవ్వకాలు చేపట్టారు కూడా. అయితే వర్షాల సమయంలో సమీపంలో ఉన్న వాగులు పొంగటంతో అండర్‌గ్రౌండ్ మార్గంలోకి నీళ్లు వస్తున్నాయని ఆ పనులు నిలిపివేశారు.

ఫైఓవర్ మార్గమే పరిష్కారమా?

మర్పల్లి నుంచి బయటకు వెళ్లాలంటే రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్‌ను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. దీనికి అవసరమైన నిధులు మంజూరు రాబట్టటానికి ఎంపి, ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరుతున్నారు. ఫైఓవర్ నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించి ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్రహింపట్నంలో ఉదయం నుంచి హై డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

స్థాయికి చేరింది. కోర్టు నుంచి స్టే వచ్చిందన్న ప్రచారం జరుగుతున్నా, దానికి సంబంధించిన అధి కారిక స్టే ఆర్డర్ కాపీ అందకపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. స్టే కాపీ రానప్పుడు ఎన్నికను ఎందుకు ప్రకటించడం లేదని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. వెంటనే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పత్రం ఇవ్వండి లేదా స్టే ఆర్డర్ కాపీని చూపించాలి అని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దాదాపు మూడు గంటలుగా సభ్యులు కార్యాలయంలోనే నిరీక్షించారు.

చేతులెత్తేసిన అబ్జర్వర్?

ఉదయం 10:45 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ పరిస్థితిని సమీక్షించారు. అయితే, ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండానే ఆయన అక్కడి నుంచి మధ్యలోనే వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ తేలకుం డానే అబ్జర్వర్ నిష్క్రమించడంతో గందరగోళం మరింత పెరిగింది. స్టే కాపీ లేకుండ ఎన్నిక ఆపడం అన్యాయం... అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలి.. అని స్థానిక నేతలు డిమాండ్ చేశారు.

ఆందోళన బాటలో మద్దతుదారులు

ఒకవేళ స్టే కాపీ అందకుండానే ఎన్నికను వాయిదా వేస్తే పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే కార్యాలయం వెలుపల భారీగా కార్యకర్తలు మోహరించారు. ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరి నిమిషంలో స్టే కాపీ అందుతుందా? లేక ఎన్నిక ప్రకటిస్తారా? అనేది ఇప్పుడు ఇబ్రహీంపట్నంలో హాట్ టాపిక్‌గా మారింది.

బిఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరితో కాంగ్రెస్ మంతనాలకు ప్రయత్నం?

అదృశ్యమైన ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి ఉదయం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ప్రత్యక్షమయ్యారు. బిఆర్ఎస్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అదేవిధంగా కౌన్సిలర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి ఆయనను అదుపులోకి తీసుకొన్నారు. గత కొద్దిరోజులుగా ఆయన అదృశ్యంపై భార్య ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదైంది. ఆయన బుధవారం హైకోర్టు ముందు హాజరుకానున్నారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా ప్రత్యక్షమైన యాదగిరి, తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని, అనారోగ్యం వల్లే ఆస్పత్రిలో చేరానని ప్రకటించారు. అయితే, ఆయనను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఉంచగా.. కాంగ్రెస్ నేతలు చిలుక మధుసూదన్ రెడ్డి వెళ్లి కలవడం వివాదానికి దారితీసింది. పోలీస్ స్టేషన్‌లో రాజకీయ మంతనాలు ఎలా జరుపుతారని బిఆర్ఎస్ శ్రేణులు పోలీసులను నిలదీశాయి. స్టేషన్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరు వర్గాలను పంపించడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

మణికొండలో మంజీరా పైపులైన్‌కు బ్రేక్

పెద్ద ఎత్తున్న నీరు వృథా

నార్సింగి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మణికొండ డివిజన్ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో మంచినీటి పైప్ భారీ శబ్దంతో పేలిపోయింది. దీంతో ఎగిసిపడ్డ లక్షలాది లీటర్ల మంచినీరంతా రోడ్డుపై ఏరులై పారింది. పక్కనే ఉన్న అపార్టు మెంట్ల సెల్లార్లన్నింటిని ముంచెత్తింది. సమీపం లోనే పండెన్‌వాగు ఉండడం వలన నీరు అందు లో పడి ఇబ్రహీంభాగ్ చెరువులోకి చేరింది. లేదం టే చుట్టు పక్కల ఉన్న ఇళ్లన్నీ జలబ్దింధంలో ఉండేవి. గంటల తరబడి రోడ్డుపై పారిన మంచినీ రంతా పండెన్‌వాగులోకి చేరి చుట్టు పక్కల ఇళ్లను ఇబ్బందుల నుంచి కాపాడిందని స్థానికులు పేర్కొంటున్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ మహానగర ప్రజల దాహార్తిని తీర్చేం దుకు వేసిన మంజీరా పెద్ద పైప్‌లైన్ పేలడం వలన ఎంప్లాయిస్ కాలనీ, శివసాయి కాలనీల్లో వరద నీరు గంటల తరబడి ఏరులై పారడంతో రోడ్డంతా ధ్వంసం అయ్యింది. వాహనాల రాకపో కలకు పనికి రాకుండా పోయింది. స్థానికులు ప్ర త్యామ్నా మార్గాలలో రాకపోకలు సాగిస్తున్నారు. సెల్లార్లలో నీరు చేరడంతో అక్కడ పార్క్ చేసిన వాహనాలన్నీ నీట మునిగిపోయాయి. రెండు అపార్టుమెంట్లలో కేవలం పది నిమిషాల వ్యవధి లోనే ఆరు ఫీట్ల మేర నీరు చేరి, అందులో 10.కా ర్లు, మరో 15.వరకు ద్విచక్రవాహనాలు నీట మునిగిపోయాయి. బాధిత ప్రజలు తమ ఇళ్లపైకి చేరుకొని మొబైల్స్‌లో వీడియోలు తీసి మమ్మల్నీ కాపాడాలంటూ సోషల్ మీడియాలో, సంబంధిత అధికారులకు షేర్ చేశారు. దీంతో హైడ్రా, జల మండలి అధికారులు వెంటనే స్పందించి నీటి సరఫరాను పూర్తిగా నిలివేసి, మరమ్మత్తు పనులు చేయడం ప్రారంభించారు. పైప్‌లైన్ పగిలిన ప్రాం తంలో రోడ్డంతా ఓ పెద్ద గొయ్యిగా మారింది. ఈ గొయ్యిని పూడ్చి వాహనదారులు రాకపోకలు సాగించేందుకు మరో రెండు రోజుల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. అధికారులు వేగంగా స్పందించారని స్థానిక ప్రజలు పేర్కొంటు న్నారు. మేము సమాచారం ఇచ్చిన కేవలం 15. నిమిషాల వ్యవధిలోనే అధికారులు మా ప్రాం తానికి చేరుకొని సహాయక చర్యలు ముమ్మరం చేశారని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. సింగూరు నుంచి మోటార్ల సహాయంతో అత్యంత ఫోర్సు తో మంజీరా నీరు నగరానికి సరఫరా అవుతుం దని, పైప్‌లైన్ ఆ ప్రెషర్ వల్లనే ఒక్కసారిగా పేలి పోయిందని అధికారులు తెలిపారు. వీలైనంత త్వ రగా మరమ్మత్తులు పూర్తి చేస్తామని వివరించారు.

పగిలిన మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయిస్తున్న అధికారులు

దేవుడికి గంజాయి చూపిస్తూ రీల్స్!

శివరాత్రి రోజు ఆకతాయిల ఉన్మాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: మహా శివరాత్రి రోజున దేవుడికి గంజాయి చూపిస్తూ కొందరు రీల్స్ చేయడంపై హైదరాబాద్ కమిషన ర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని "ఎక్స్"లో పోస్టు పెట్టారు. ఈ వ్యవహారంపై వెంటనే స్పందించిన చార్మినార్ జోన్ టాస్క్ ఫో ర్స్ పోలీసులు ఫలక్‌నుమా జంగమెట్‌కు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నా రు. తదుపరి చర్యల నిమిత్తం ఫలక్‌నుమా పోలీ సులకు అప్పగించారు.

ఏం జరిగిందంటే..

శివరాత్రి రోజున శివుడికి దైవప్రసాదం పేరుతో కొందరు యువకులు మాదకద్రవ్యాలు ప్రదర్శించి న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోను సీపీ సజ్జనార్ "ఎక్స్"లో పోస్టు చేశారు. దేవుడికి మాదకద్రవ్యాలు చూపించడం అత్యంత హేయమైన చర్య అని, వికృతమైన ఉన్మాదమని అన్నారు. సాహసం చేశామని అనుకుంటున్నారా!? అస్సలు కాదు. ఇది కటకటాల వెనుకకు చేర్చే తీవ్రమైన నేరం! ఒక్కసారి ఎన్‌డిపిఎస్ చట్టం ప్రయోగిస్తే.. జీవితాంతం పశ్చాత్తాపపడాల్సి వస్తుంది. లైకులు కోసం లోకాన్నే మరిచి.. వ్యూస్ కోసం విలువలనే వదిలి.. రీల్స్ కోసం రోడ్డున పడి.. మత్తులో ము నిగి.. జీవితాలను నాశనం చేసుకుంటారా? క్షణి కానందం ఇచ్చే లైకులు, వ్యూస్ కోసం మీ బంగా రు భవిష్యత్తును బలిపెట్టకండి. ఇటువంటి చర్యల ను ఏమాత్రం ఉపేక్షి ంచం. బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాను మీ సృజనాత్మకతకు వేదికగా మార్చుకోండి.. వ్య సనాలకు వాకిలిగా కాదు అని పోస్టులో పేర్కొన్నారు. పోలీసులు స్పందించడంతో ఆ విషయాన్ని కూడా సీపీ పోస్టు చేశారు.

సదాశివను అభినందిస్తున్న బిజెపి నాయకులు ఎన్.రవీందర్‌గౌడ్

భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా సదాశివ

శామీర్‌పేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సంఘం తూంకుంట అధ్యక్షులుగా జి.సదాశివ నియమితులు కావటంతో తూంకుంట బిజెపి నాయకులు ఎన్.రవీందర్‌గౌడ్ సన్మానించి అభినందించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలో భవన నిర్మాణ కార్మిక సంఘంకు అధ్యక్షులుగా జి.సదాశివ నియమితులయ్యారు. ఆయనతో పాటు జిల్లా కోశాధికారిగా మంచాల సుదర్శన్ వీరు ఇద్దరు నియమితులు కావటంతో ఎన్.రవీందర్‌గౌడ్ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎన్.రవీందర్‌గౌడ్‌తో పాటు ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి జలందర్‌రెడ్డి స్వామి, తూంకుంట అధ్యక్షులు జి.సదాశివ, జిల్లా కోశాధికారి సుదర్శన్, కార్యవర్గ సభ్యులు రాజు, బి.నర్సింహ్మ, ఎం.గణేశ్, ఎం.బాల్‌రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని అభినందిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి సిఎం అభినందన

తాండూరు, జనవరి 17, ప్రభాతవార్త : రాష్ట్ర తాండూరు మున్సిపాల్టీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయటం పట్ల ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి అభినందిచారు. మంగళవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తాండూరు కాగ్రెస్ నేతలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. మున్సిపాల్టీలో అధికారపగ్గాలు చేపట్టిన పాలకవర్గం పట్టణాభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

గ్రేటర్‌లో మీటర్ గిరగిర

పెరుగుతున్న విద్యుత్ వినియోగం - గృహాలు, ఆఫీసుల్లో మొదలైన ఫ్యాన్లు, ఏసిల వాడకం - ఇప్పటికే 67ఎంయులు - మే నాటికి 100 ఎంయులకు చేరే అవకాశం

హైదరాబాద్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:

గ్రేటర్ జోన్ పరిధిలో గత వారం విద్యుత్ వినియోగం 65 నుంచి 70 మిలియన్ యూనిట్లుగా నమోదువుతుంది. గత సంవత్సరం ఫిబ్రవరిలో నమోదైన దానికంటే ఈసారి అధికంగా వినియో గం జరుగుతంది. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం మరింత పెరుగుతందని తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్‌పిడీసీఎల్) అధికారులు తెలుపుతున్నారు. వినియోగం రికార్డు స్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో సబ్ స్టేషన్‌ల పనితీరు, డిమాండ్, సప్లైలపై ప్రతి రోజూ ఉన్నతాధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే మేచివరి వరకు వాతావారణం ఉష్ణోగ్రతలు ఇలానే ఉండవ చ్చనని వాతవరణ అధికారులు తెలుపుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం ఇంకా పెరిగే అవకాశం ఉందని ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడ కుండా పలు ప్రాంతాల్లో మొబైల్ ట్రాన్ స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలుపు తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి మార్చ్, ఏప్రిల్‌లోనే గరిష్ట వినియోగం నమోదయ్యే అవ కాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్లను పూర్తిచే యాలని, ఈనెలాఖ రులోగా పూర్తిగా వినియో గదారులకు అందుబాటులోకి తీ సుకొని రావాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ము షారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. గత రెండేళ్లలో విద్యుత్ వినియోగం 80 నుంచి 90 మిలియన్‌యూనిట్లు జరగగా.. ఈ సంవత్సరం 100 మిలియన్ యూనిట్లకు చేరుతుందని అధికా రులు అంచనా వేశారు. గత నాలుగైదు రోజుల్లో విద్యుత్ డిమాండ్‌ను పరిశీలిస్తే ఈనెల 13న 67 ఎంయులు నమోదుకాగా 14న -64, 15న -62, 16న -67 వరకు నమోదైంది.

డిమాండ్ ఏస్థాయిలో పెరిగిన సబ్‌స్టేషన్లలో సాం కేతిక సమస్యలు తలెత్తకుండా ఏజీకాలనీలోని స్కాడా భవనం నుంచి ఆపరేషన్ అధికారులు నిరంతరం సర్కిళ్ల వారీగా నమోదవుతున్న విద్యు త్ వినియోగంపై దృష్టి కేంద్రీకరించారు. హైదరా బాద్ సెంట్రల్ సౌత్, సైబర్ సిటీ, సికి ంద్రాబాద్, బంజారాహిల్స్, రంగారెడి ఈస్ట్, వెస్ట్,నార్త్ సర్కిళ్ల పరిధిలో విద్యుత్ వినియోగం క్రమం గా పెరుగుతుంది. గ్రేటర్ జోన్‌లో సాధార ణంగా 60-65 ఎంయూలు నమోదవు తుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేప థ్యంలో గృహాలు ఆఫీసులు,ప్రైవేట్ కంపెనీల్లో ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరిగిందని అధికారు లు చెబుతున్నారు. మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ డిమాండ్ ఎక్కువగా నమోదవుతోందని ఆపరేషన్ అధికారు లు పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు బట్టి వినియోగంలో మార్పు చో టుచేసుకుంటున్నాయని తెలు పుతున్నారు.

వేడెక్కిన వాతావరణం ఎఫెక్ట్

నగరం అసలే కాంక్రీట్ మయం..ఏటికేటికి ని

చిన్ననందిగామలో ఇందిరమ్మ ఇళ్ళును ప్రారంబిస్తున్న సర్పంచ్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు

-చిన్ననందిగామ సర్పంచ్ దత్తాత్రేయరావు

కొడంగల్,ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త): ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చిన్ననందిగామ సర్పంచ్ దత్తాత్రేయరావు అన్నారు. మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో లబ్దిదారు దౌలత్‌బి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును మంగళవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ళ బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా మంజూరీ కాలేదని,అలాంటిది కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరీ చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడుతలో ఇళ్ళు మంజూరీ కాని వారికి రెండవవిడుతలో అర్హులందరికీ ఇళ్ళుమంజూరీ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ మంజూరీతో పాటు సన్న బియ్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,గృహజ్యోతి,రూ.500లకే గ్యాస్ సిలెండర్ పంపిణీ తదితర పథకాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బలవంత్‌రెడ్డి,గండెడ్ అబ్దులప్ప,నరసాపురం కిష్టప్ప,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు చిదిరి వినోద్‌కుమార్,చంద్రప్ప,పీర్ అహ్మద్,సాయిరెడ్డి,రాములు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వర్క్ షెడ్ సకాలంలో పూర్తి చేయాలి

పిఆర్ ఎఇ ప్రణీత్ కుమార్

మోమిన్‌పేట్,ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మంజూరైన వర్క్ షెడ్ భవన నిర్మాణాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతగా నిర్మించాలని పీఆర్ ఏఈ ప్రణీత్ కుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని వెల్చాల్ గ్రామంలో నూతన వర్క్ షెడ్ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరైన ఈ భవనం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని అన్నారు. కనుక ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నాణ్యతగా నిర్మిస్తే నిధులు సకాలంలో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు దామోదర్ సాగర్‌లు పాల్గొన్నారు.

వర్క్ షెడ్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎఇ ప్రణీత్ కుమార్.

గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా

తలకొండపల్లి ఫిబ్రవరి 17,(ప్రభాత వార్త): తలకొండపల్లి మండలం. చంద్ర ధన గ్రామములో ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి. బండల సుధాకర్ రెడ్డిని చైర్మన్గా ఎన్నుకోవడం జరిగినది వైస్ చైర్మెన్ గా తౌడోజు రమేష్ గారిని, కోశాధికారిగా సంతోజు ఉదయ్ గారిని,ముఖ్య సలహా దారులుగా దోమ మురళీధర్ రెడ్డి ని, గంజి శ్రీనివాసులుని, బొజ్జ రవీందర్ రెడ్డిని, ఎన్నుకోవడం జరిగింది,సోషల్‌మీడియా ఇన్చార్జిగా పాలాది నవీన్‌ని, ఇటమోని అజయ్‌ని, సంతోజు వరుణ్ ని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని దేవాలయ అభివృద్ధి అందరి సహకారంతో పనులు చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నేడ్ల రవీందర్ రెడ్డి. మాజీ దేవాలయం చైర్మన్ వెంకట్ రెడ్డి. భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రదన లోదేవాలయ కమిటీ ఎన్నిక

వార్డు సభ్యులకు శిక్షణ

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. నూతనంగ బాధ్యతలు స్వీకరించిన వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమూర్ తెలిపారు. శిక్షణకు సంబంధించిన కరదీపికను సభ్యులకు పంపిణీ చేశారు .గ్రామపంచాయతీ చట్టం 20 18 యొక్క మౌలిక సూత్రా లు ,గ్రామపంచాయతీ సర్పం చ్, ఉపసర్పంచ్, వార్డు సభ్య ల యొక్క విధులు బాధ్యతల గురించి తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిఓ శ్రీ హనుమంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

కొలతల ప్రకారం పనులు చేయాలి

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త): ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరి గూడమండలంలోని ఇంద్రా నగర్ గ్రామంలో ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన మాటాడారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ రాశోద్దిన్, కూలీలు తదితరులు ఉన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంటు వినోద్‌కుమార్

రోడ్డు ఆక్రమణపై ఉప్పల్ జడ్‌సికి ఫిర్యాదు

ఘటకేసర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): ఘటకేసర్ డివిజన్ బొక్కోనిగూడ పోచమ్మబస్తీలో భూపతి భరత్ ఇంటి ఎదురుగా రోడ్డును ఆక్రమించి ఇంటినిర్మాణ పనులు చేస్తున్నా అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు కట్ట హరినాథ్‌రెడ్డి, జి.రాకేశ్‌కుమార్ యాదవ్‌లు ఎంఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. శ్రీహరి అనే వ్యక్తి నిబంధనలకు విరుద్దంగా రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడని గత ఏప్రిల్ 29న ఘటకేసర్ మున్సిపల్ కమిషనర్‌కు పోచమ్మబస్తీ వాసులు ఫిర్యాదు చేయగా ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గత జూన్ 2న, 16న మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతో అప్పటి మున్సిపల్ కమిషనర్ ఇంటి యాజమానికి వివరణ కోరుతూ నోటీసు జారీ చేశారని గత జూలై 6న జేసీబీ సాయంతో అధికారులు ఇంటి బేస్‌మెంట్‌ను కూల్చివేశారని పేర్కొన్నారు. అయినప్పటికి నిర్మాణదారుడు శ్రీహరి ఇంటి నిర్మాణం పూర్తి చేసి బెస్‌మెంట్ కూల్చివేసిన చోట నుంచి తిరిగి రోడ్డును ఆక్రమించి ప్రహారిగోడ నిర్మాణం చేశారని ఈనెల 4న ఘటకేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీసీ వాణి ఆదేశించినప్పటికి సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. రోడ్లు ఆక్రమిస్తే భవిష్యత్తులో ప్రణాళిక బద్దంగా అభివృద్ధికి ఆటంకం కల్గి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని హరినాథ్‌నాథ్‌రెడ్డి, రాకేశ్‌కుమార్‌యాదవ్‌లు జడ్‌సీకి విజ్ఞప్తి చేశారు.

వాలీబాల్ విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతుల అందజేత

విజేతలకు బహుమతి అందజేస్తున్న నిర్వహకులు విజయ్‌గౌడ్, సందీప్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఘటకేసర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): ఘటకేసర్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరిగింది. చైతన్య యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ సీజన్- 3 నిర్వహించగా 24 జట్లు పాల్గొన్నాయి. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సామల సందీప్‌రెడ్డి సౌజన్యంతో ప్రొవాలీబాల్ లీగ్ టోర్నమెంట్ జరిగిందని నిర్వహకులు తెలిపారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని మైదానంలో జరిగిన పోటీలో అల్వాల్-ఏ జట్టు గెలుపొందగా మొదటి బహుమతి కింద రూ.10,000లు, అల్వాల్-బి జట్టుకు రెండో బహుమతి కింద రూ.5,000లు గెలుచుకున్నారు. ఘటకేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ విచ్చేసి వాలీబాల్ మ్యాచ్‌ను తిలకించారు. పల్లె విజయ్‌గౌడ్ చేతుల మీదుగా వాటీబాల్ విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీ, జ్ఞాపికలను అందజేశారు. టోర్నమెంట్‌కు సహకారం అందించిన సామల సందీప్‌రెడ్డికి నిర్వహకులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా సామల సందీప్‌రెడ్డితో పాటు నిర్వహకులను శాలువాతో సన్మానించారు. చైతన్య యూత్ సభ్యులు బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, పెంటం ఈశ్వర్, బెలిదె శ్రీనివాస్‌గుప్తా, కాశపాల గోవర్ధన్, ఇట్టబోయిన శ్రీమాధవ్, పెంటం జ్ఞానేశ్వర్, చుక్కల రవిశంకర్, ఉల్లి వినయ్‌యాదవ్, ఉల్లి ప్రణయ్‌యాదవ్, శ్రావణ్, భాను వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా ...!

ఎన్ పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సర్పంచ్

నందిగామ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): నందిగామ మండల కేంద్రంలోని విక్టరీ ప్లేగ్రౌండ్ లో ఎన్ పి ఎల్ 12 మంగళవారం సర్పంచ్ కొమ్ము కృష్ణ,విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్ ఆర్ రఘునందన్ రెడ్డి,ఉప్పల శ్రీనివాస్ గుప్త లు టాస్ వేసి ప్రారంభించారు. ప్రెస్ మరియు పొలిటికల్ టీంలు, విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మరియు ప్రెస్ మధ్య హోరా హోరీగా జరిగింది. ఈ వేడుకల్లో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్,బి కృష్ణ,అడ్వకేట్ అంజు,వార్డ్ సభ్యులు అగ్గి ప్రసాద్,దార సురేష్ ,బొమ్మగల నరసింహులు,కిట్టు, టైలర్ కృష్ణ, వడ్ల రమేష్,అగ్గి సూరి, చించేటి లత శివ, నాయకులు ఎర్ర గారి స్వామి,పిట్టల రాములు,బి లింగం మోర్స్ శ్రీను, బాల్ రాజ్, నరేందర్ రెడ్డి, తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ పి ఎల్ టోర్నమెంట్ను ప్రారంభించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ.

వాగులు, నాలాల పూడికతీత పనులు ప్రారంభం

-వరదనీటికి ఆటంకం కల్గకుండా చర్యలు: డిసి

ఘటకేసర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): నాలాలలో పేరుపోయిన మట్టి, చెత్తాచెదారం తొలగించేందుకు పనులు చేపడుతున్నామని ఘటకేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ (ఎంఎంసి) వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఘటకేసర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన వాగులు, నాలాల పూడికతీత పనులను మంగళవారం ఆమె పర్యవేక్షించారు. నాగారం డివిజన్ పరిధిలోని ఎగువకాలనీల నుంచి ఘటకేసర్‌కు వచ్చే ఎరుమల్లెవాగు, బొంతకుంట వాగులలో ప్రొక్లెయినర్‌లతో మట్టి పూడికతీయడం, విరిగిన చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించే పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. గత వర్షాకాలంలో భారీ వర్షాలకు వరదకు గురై మంపు ప్రాంతాల్లో ఉన్న కాలనీల్లోని నాలాలను శుభ్రం చేయిస్తున్నామని తిరిగి వరదలు వస్తే వాగుల్లో నీటి ప్రవాహానికి ఏలాంటి ఆటంకం ఏర్పడకుండా వర్షపు నీరుసజావుగా వెళ్లేలా పనులు చేయించాలని డిసి వాణి డిఈఈ నరేశ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు.

ఘటకేసర్‌లో ఎరుమల్లెవాగు పూడికతీత పనులను పరిశీలిస్తున్న డిసి వాణి

ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పునఃసమీక్షించాలి

-జిల్లా టీజీఓల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డా.కె.రామరావు,శ్రీనేష్ కుమార్ నోరి

రంగారెడ్డి అర్బన్ ,ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): ఆరోగ్య పథకం (ఎంప్లాయిస్ హెల్త్ స్కీం,ఈహెచ్ఎస్)ను సమగ్రంగా పునఃసమీక్షించాలని జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కె.రామరావు,కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి మాట్లాడుతూ, ఈహెచ్ఎస్ అమలుపై జిల్లా అధికారులు,ఉద్యోగులు మరియు ఇతర వర్గాల నుంచి వచ్చిన సూచనలు, ప్రతిపాదనల ఆధారంగా ఒక వినతిపత్రాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆ వినతిపత్రాన్ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్‌లకు సమర్పించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈహెచ్ఎస్ అంశంపై ప్రభుత్వంతో జరిగే చర్చల్లో తమ వినతులను పరిగణలోకి తీసుకుని,ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారు కేంద్ర సంఘ నాయకత్వాన్ని కోరారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవలు పొందేలా పథకంలో అవసరమైన మార్పులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

వినతి పత్రం అందజేస్తున్న టీజీఓ సంఘం నాయకులు

ఘనంగా తాళ్ల సందీప్‌గౌడ్ జన్మదిన వేడుకలు

చేవెళ్ల, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) : చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకులు సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గూడన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్‌రాం రెడ్డి . మండల అధ్యక్షుడు శ్రీకాంత్. ఉమా శంకర్ రెడ్డి. రిషికేష్. జయశంకర్. భీమ్ రెడ్డి. బర్ల కృష్ణ. తిరుపతిరెడ్డి. నాగరాజు కృష్ణ. బల్ రెడ్డి. ధనుష్ రెడ్డి. శ్రీకాంత్. అమరేందర్ రెడ్డి. అఖిలేశ్వర్ రెడ్డి పాల్గొని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ గౌడ్ మాట్లాడుతూ నా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

రైతులకు లాభదాయకం 'ధన్ 48' వరి

శాస్త్రవేత్తల వెల్లడి

ధారూరు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) : రైతులు సాంప్రదాయ వరి రకాలకు స్వస్తి పలికి, పోషక విలువలు, అధిక దిగుబడినిచ్చే బయో ఫోర్టిఫైడ్ రకాల ను సాగు చేయాలని భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు. మంగళవారం ధారూర్ మండలంలోని గురుదొట్ల, ధారూర్ రైతు వేదికల్లో భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 'ధన్ 48' వరి రకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ జ్యోతి, డాక్టర్ బ్రజేందర్ మాట్లాడుతూ. ధన్ 48 రకం వరిలో జింక్ శాతం అధికంగా ఉంటుందని, అలాగే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ రకం తక్కువ కాలంలోనే రైతులు ఆశించిన స్థాయిలో అధిక దిగుబడిని ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 100 మంది గిరిజన రైతులకు ఒక్కొక్కరికి 20 కిలోల చొప్పున ధన్ 48 విత్తనాల ను ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా, పొలాల్లో భూసార పరీక్షల ప్రాముఖ్యత ను వివరిస్తూ, 100 మంది రైతులకు ఉచితంగా సాయిల్ కిట్ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, ఏడీఏ వెంకటేశం సందీప్, ఏవో సూర్య ప్రకాష్, ఏఈవోలు సంతోష్, సంజీవ్ రాథోడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘటకేసర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): విద్యుత్ డిసిడబ్ల్యు పనులు, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘటకేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి బొక్కోనిగూడ ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని బొక్కొనిగూడ, ఎదులాబాద్ వ్యవసాయ కనెక్షన్లకు మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ నిరటి లక్ష్మీ

ధారూరు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) : మండల పరిధిలోని నాగారం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏ నుగుల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు కేంద్రంలోని గదుల ను, పరిసరాల ను క్షుణ్ణంగా పరిశీలించి శుభ్రతపై పలు సూచనలు చేశారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడి కేంద్రంలో ఉన్న సమస్యల ను, పిల్లలకు అందుతున్న సౌకర్యాల ను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అని ఆరా తీశారు. కేంద్రం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): అలియాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన కంటం శిరీషకృష్ణారెడ్డి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని కలిసి కేక్ కట్ చేయించి అభినందనలు తెలియజేశారు. మంగళవారం అలియాబాద్ మున్సిపాల్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ఆయన నివాసంకు వెళ్లి పుట్టిన రోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు. వారితో పాటు అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు పార్టీ నాయకులు ఎస్ అశోక్‌రెడ్డి, ఎల మల్లేశ్, తుంకి బిక్షపతి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేక్‌ను కట్‌చేయించి అభినందనలు తెలిపిన అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంటం శిరీషకృష్ణారెడ్డి.

భవన నిర్మాణ కార్మికుల సంఘం తూంకుంట అధ్యక్షులుగా జి.సదాశివ నియామకం

శామీర్‌పేట, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): భవన నిర్మాణ కార్మికుల సంఘం తూంకుంట అధ్యక్షులుగా జి.సదాశివ నియమితులు కావటంతో తూంకుంట బిజెపి నాయకులు ఎన్.రవీందర్‌గౌడ్ సన్మానించి అభినందించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలో భవన నిర్మాణ కార్మిక సంఘంకు అధ్యక్షులుగా జి.సదాశివ నియ మితులయ్యారు. ఆయనతోపాటు జిల్లా కోశాధికారిగా మంచాల సుదర్శన్ వీరు ఇద్దరు నియమితులు కావటంతో ఎన్.రవీందర్‌గౌడ్ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎన్.రవీందర్‌గౌడ్‌తో పాటు ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి జలందర్‌రెడ్డి స్వామి, తూంకుంట అధ్యక్షులు జి.సదాశివ, జిల్లా కోశాధికారి సుదర్శన్, కార్యవర్గ సభ్యులు రాజు, బి.నర్సింహ్మ, పాల్గొన్నారు.

నందినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయికి ఎంపికైన నందిని

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త): సిఎం కప్ కోకో పోటీలలో జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని నందిన రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కోకో పోటీల్లో తన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నందినిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సేవలు కొనసాగించాలి

-అడిషనల్ కలెక్టర్‌కు వినతి

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 17,(ప్రభాత వార్త) : రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) చంద్రరెడ్డికి సంబంధిత సిబ్బంది వినతి పత్రం సమర్పించారు. గత వారం సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జారీ చేసిన మెమో ప్రకారం, రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలనే ఆదేశాలు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది సిబ్బంది, అలాగే రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 42 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వాల కాలంలో నియమితులైన తాము అనేక సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం మాలో చాలామంది వయోపరిమితి దాటిపోవడంతో ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోయిన పరిస్థితి నెలకొందని వివరించారు. ఈ 632 మంది సిబ్బంది వారి కుటుంబాల జీవనోపాధి, సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం పూర్తిగా ఈ ఉద్యోగంపైనే ఆధారపడి ఉందని, అకస్మాత్తుగా సేవలను నిలిపివేయడం వలన తీవ్రమైన ఆర్థిక, సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున తమ పరిస్థితిని సానుకూలంగా పరిగణించి, రెవెన్యూ శాఖలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, రాజు, అనిల్, శ్రీనివాస్, పరమేశ్వర్, సుజాత, కామాక్షి, వనజ కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాలు, మండల స్థాయి ఆపరేటర్లు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ I, Jeripothula Murthy Narayan R/o. H.No. 11-9-283, Lakshmi Nagar Cly. Rd.No.4, Kothapet R.R.Dt. Changed My Name As "Jeripothula Murthy Narayana" S/o. Jeripothula Rayulu.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 207 of 2023 in OS. No 277 of 2022
Between:
R. Anil Kumar ...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Defendants
To, Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance

మోత్కుపల్లి గ్రామంలో పాత బోరుకు కొత్త బోర్ మోటర్ బిగిస్తున్న దృశ్యం

తాగునీటి ఎద్దడి రాకుండా .. ముందస్తు జాగ్రత్తగా నూతన బోరు మోటర్

కోట్‌పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో వచ్చేది ముందే వేసవి కాలం గ్రామంలో నీటి ఎద్దటి రాకుండా ముందస్తు జాగ్రత్తగా గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ, గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా గ్రామంలో పాతబోరుకు గాను నూతన కొత్త బోరుమోటర్ బిగించారు. అదే విధంగా గ్రామంలో మురుగు కాల్వాలు, వీధి దీపాలు వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచు మాధవరెడ్డి, కారోబార్ అశోక్ తదితరులు పాలొన్నారు.

సమావేశ కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి చంద్రప్ప.

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

జాతీయ అంతర్జాతీయ అంశాలపై అవగాహన

కోట్‌పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో మంగళవారం నాడు పిఎం శ్రీ లో భాగంగా మెంటరింగ్ కార్యక్రమంపై జాతీయ అంతర్జాతీయ అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చరిత్ర ఉపన్యాసకులు డిగ్రీకాలేజ్, వికారాబాద్ వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి చంద్రప్ప మాట్లాడుతూ,విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రేరణాత్మక సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఉదయం 6, గంటలకు లేచి క్రమ శిక్షణతో చదవాలని, దేశభక్తి భావన పెంపొందించుకోవాలన్నారు. ఆధ్యాత్మికచింతన కలిగి సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, యోగ మరియు ధ్యానం వంటివి రోజు ఆచరించాలని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మాజీ డైట్ ప్రిన్సిపాల్ విశ్రాంతి ఉపన్యాసకులు బందప్ప, మరియు రవిందర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు ఎలా వినియోగించుకోవాలి, ఉద్యోగ అవకాశాలను ఎలా పెంపొందించుకోవాలి ఇతర దేశాలతో మనదేశం ఎలా సంబంధాలు కలిగి ఉండాలి అనే విషయాలపై అవగాహన ముఖ్యంమన్నారు. సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని ఇన్నోవేటివ్ అలోచనలతో ముందుకు సాగాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ వెంకట్, నర్సింహారెడ్డి, తిరుమలయ్య, మల్లేవం, లక్ష్మణ్, యాదవరెడ్డి, యాస్మిన్‌బేగం, సబితా, శివప్రసాద్, నవీన్ రాజ్‌కుమార్, వెంకటేష్, శ్యామయ్య, ఎల్లేష్‌కుమార్, అంజయ్య, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షాలు తెలిపేందుకు ప్రతాప సింగారం గ్రామానికి విచ్చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.

ప్రతాప సింగారంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త: మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని బీజేపీ ఎం.పి. ఈటల రాజేందర్‌తో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పుట్టిన రోజు అభినందనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నివాసమైన పోచారం డివిజన్ పరిధిలోని ప్రతాప సింగారం గ్రామానికి పలువురు నేతలు వచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన నివాసం నాయకులు, కార్యకర్తల రాకతో సందడిగా మారింది. మాజీ ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శుభాకాంక్షాలు తెలిపిన వారిలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలున్నారు. కాంగ్రెస్ నుండి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నక్కా ప్రభాకర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం. ముత్యాల్ యాదవ్, మాజీ సర్పంచ్ అబ్బుసాని యాదగిరి యాదవ్, ఎం. జంగయ్య యాదవ్, బోక్కా ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బోక్కా సంగీత రెడ్డి, ఏర్ర మాధవి, మెట్టు గణేశ్ యాదవ్ బీఆర్ఎస్ ఘట్‌కేసర్ డివిజన్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, డొంకెని బిక్షపతి గౌడ్, మేకల నర్సింగ్‌రావు, బీజేపీ నుండి పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ తదితరులున్నారు.

తలకొండపల్లిలో ధర్నా, రాస్తారోకో

బిఆర్ఎస్ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్

తలకొండపల్లిలో ధర్నా చేస్తున్న బి ఆర్ఎస్ నాయకులు.

తలకొండపల్లి ఫిబ్రవరి 17 ,ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై మెజార్టీ బిఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిచినప్పటికీ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో అవినీతికి టిఆర్ఎస్‌ను ఓడించాయని నిరసన తెలిపిన టిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ తలకొండపల్లి మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో తలకొండపల్లి బస్టాండ్‌సమీపంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో గోపాల్‌నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ నుంచి గెలిచిన కౌన్సిలర్ పత్య నాయకును అక్రమంగా నేర్చుకొని మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టారని, పార్టీకి ద్రోహం చేసిన హత్య నాయక్ తమ పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని ఆయన డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, అమంగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము, మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తో పాటు మరో ఐదుమందిపై కేసు నమోదు చేశారని మీరు కేసును వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రలో భాగంగా టిఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసి బెదిరిస్తున్నారని, అయినా టిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు లొంగరని రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కుట్ర పూరితంగా కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు కుమ్మక్కై పోలీస్ కేసులు నమోదు చేయడం సమంజసం కాదని కేసులు వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, కృష్ణ నాయక్, దేవుల నాయక్, శ్రీరాములు, భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

శివపార్వతుల కళ్యాణం తిలకిస్తున్న భక్తులు

శివపార్వతులను దర్శనం చేసుకున్న మాజీ జెడ్పిటిసి

కేశంపేట,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన అశేష జనం. కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దేవాదాయ కమిటీ చైర్మన్ ఎగిరే మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహాలింగేశ్వర స్వామి కళ్యాణం లో పాల్గొన్న కేశంపేట తాజా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహాలింగేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజల అందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. కళ్యాణ్ అనంతరం వచ్చిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు ఉపసర్పంచ్ జట్టూరి జయమ్మ నాగిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు జంగం మహాలింగం, కుమారస్వామి, శివశంకర్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోడూరు రాములు, తైదా పర్వతాలు, కోడూరు నర్సింలు, కోరే నారాయణ, సింగిడి మల్లారెడ్డి, జంగారెడ్డి, చెట్టే మోని బాలరాజ్, కర్రోల్ల శివశంకర్, చెట్టే మోని నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు, బీస కరుణాకర్ రెడ్డి, చేదురువల్లి భాస్కర్ గౌడ్, గుండె రాని, ఎదురే నాగేశ్వర్, కరుణాకర్, రావుల పెంటయ్య, గ్యార సురేష్, హరీశ్వర్ రెడ్డి, తులసి రాములు, జగన్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

కుల్కచర్ల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్తః మండల పరిధిలోని ఇప్పాయిల్లి గ్రామ మల్లన్న గుట్టపై మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహ శివరాత్రి మల్లన్న గుట్టపై ఆగ్ని గుండం ఏర్పాటు చేశారు.శివాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి భక్తులు అగ్నిగుండంలో నడిచి స్వామివారిని దర్శంచుకున్నారు.ఈ సందర్భంగా శంకర్ గురుస్వామి మాట్లాడుతూ..ప్రతి సవత్సరం మల్లన్న గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఈక్కడ జాతర కూడ జరుగుతుందని తెలిపారు. మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున్న స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు.

అగ్నిగుండంలో నిప్పులపై నడుచుతున్న భక్తులు

వైభవంగా శ్రీ వీరభద్రేశ్వరస్వామి రథోత్సవం

కంకల్ గ్రామంలో శ్రీ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు తదితరులు

దేవాలయంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న పూజారులు,తదితరులు

పూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో వెలసిన శ్రీ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది.ఉదయం 5గంటలకు ప్రారంభమైన ఈరథోత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది.శ్రీ స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు భారీఎత్తున పాల్గొని పోటీపడ్డారు. వీరబద్రేశ్వర ఆలయంనుండి ప్రారంభమైన రథోత్సవం స్థానిక పంచాయతీ కార్యాలయం,అంగడి బజార్, బస్టాండ్ మీదుగా గ్రామంలోని వీధులన్ని కలియతిరుగుతూ బాజా భజంత్రీలు,డప్పుచప్పుళ్లు,భజన,సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరు చివరలోఉన్న మల్లన్నగుడి వద్దకు వెళ్లి తిరిగివచ్చింది.గడప గడపకు దర్శనమిస్తున్న శ్రీ వీరబద్రేశ్వరస్వామి వారికి భక్తులు దండకాలువేస్తూ కొబ్బరి,గుమ్మడి కాయలు కొడుతూ,పూలు చల్లుతూ,మంచినీటితో శాకలుపెడుతూ స్వాగతం పలికారు.గ్రామ సర్పంచ్ వీరేశం,పూడూరు మండల పరిషత్తు మాజీ అధ్యక్షుడు పూడుగుర్తి మల్లేశం,ఎన్కెపల్లి,అంగడి చిట్టంపల్లి గ్రామాల సర్పంచులు దయాకర్,యాదవరెడ్డి,మండల పరిషత్తు మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్,వివిధ పార్టీల నాయకులు ఎన్ నర్సింలు,బాలయ్య,వినోద్‌రెడ్డి,బి నర్సింలు,దేవనోనిగూడెం వెంకటయ్య,అబ్రహం,శ్రీశైలంగౌడ్‌లు ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.అనంతరం భక్తులు రథాన్ని లాగారు.పెద్దఉమ్మెంతాల్ శ్రీతిరుమలనాథస్వామి దేవస్థానం పీఠాధిపతి వెంకటదాసులవారు రథంముందు స్వాగతం పలికారు.ఆలయంలో కంకల్, పూడుగుర్తి, కడ్మూరు,పెద్ద ఉమ్మెంతాల్ ,సిరిగాయపల్లి ,చింతల్‌పల్లి, మంచన పల్లి,పూలపల్లి తదితర గ్రామాల భజన బృంధాలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామంఅంతా శివనామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా,పూజారి కుమారస్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శనివారం స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

శ్రీ భవానీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదానం

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త: మహా శివరాత్రి పర్వదీన వేడుకల్లో భాగంగా ప్రతాప సింగారంలోని శ్రీ భవానీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. పోచారం డివిజన్ ప్రతాప సింగారంలోని శ్రీ భవానీ చంద్రమౌళీశ్వర ఆలయం వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మాఘ అమవాస్య సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు దాతల సహకారంతో అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

ప్రతాప సింగారంలోని శ్రీ భవానీ చంద్రమౌళీశ్వర ఆలయం వద్ద మంగళవారం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేస్తున్న దృశ్యం.

చేవెళ్లలో భక్తిశ్రద్ధల మధ్య అన్నప్రసాద వితరణ

మహాశివరాత్రి రోజున భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉంది అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

చేవెళ్ల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : అన్నదానం అత్యున్నత సేవ, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం మానవతను నిలబెడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మంగలి కళ్యాణి యాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, దావల్గారి గోపాల్ రెడ్డి, దేవర (అత్తెల్లి) మనిషా అనంత్ రెడ్డి, ముడిమ్యాల్ పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి తదితనాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంస్కృతిలో అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి సేవలను ప్రజాప్రతినిధులు అభినందించారు. జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... భక్తులకు సేవ చేయడం దైవ అనుగ్రహంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కొనసాగిస్తున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు. నాయకులు, గ్రామస్తులు సామూహికంగా పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి, సేవాభావాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వ్యూహ లతో పాటు సీఐ భూపాల్ శ్రీధర్, స్థానిక నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ యాసిన్, మద్దెల జంగయ్య, మహమ్మద్ జాహేద్, గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, మున్నూరు శ్రీకాంత్, దుర్గాప్రసాద్, గుడిపల్లి శ్రీకర్ రెడ్డి, గొంగుపల్లి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం సిఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అత్తెల్లి జగన్నాథ్ రెడ్డిని ఆయన అభినందించి, భక్తులకు అందుతున్న సేవలను ప్రశంసించారు. కొనసాగుతున్న ఈ అన్నదానాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ భూపాల్ శ్రీధర్

నాగారంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

ధారూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ ప నుల ం మంగళవారం గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి నిరుద్యోగ కార్మికుడికి స్థానికంగానే ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ ప నుల ం మొదలుపెట్టినట్లు తెలిపారు. ఉపాధి హామీ ప నుల ద్వారా కూలీల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటమే కాకుండా, గ్రామంలో మౌలిక వసతుల కల్పన కూడా వేగవంతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా తమ పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏ నుగుల శ్రీనివాస్, వార్డు సభ్యులు అప్రోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మీ

జెఈఈ మెయిన్స్‌లో తలకొండపల్లి విద్యార్థి ప్రతిభ

విద్యార్థికి మెన్స్‌లో.99.64.పర్సంటేజ్

తలకొండపల్లి ఫిబ్రవరి17,ప్రభాత వార్త: తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన దోర్నాల విష్ణువర్ధన్ రెడ్డి (/సన్ ఆఫ్). నరేందర్ రెడ్డి అనే విద్యార్థికి ఈరోజు ప్రకటించిన మెయిన్స్ సెషన్ వన్ ఫలితాలలో 99.64 పర్సం టైల్ వచ్చినది. దేశంలో త్రిపుల్ ఐటీలలో అడ్మిషన్ల కోసం జనవరి 21 నుంచి 29 వరకు పరీక్షలు జేఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ విద్యార్థి శ్రీ చైతన్య కాలేజీ ఉప్పల్లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు.ఈ ఫలితాలలో మంచి మార్కులు వచ్చినందుకు తల్లిదండ్రులు. రజిత నరేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు. బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

చౌలపల్లి-కేశంపేట ప్రధాన రహదారిపై

పిచ్చి మొక్కల తొలగింపు

హర్షం వ్యక్తం చేసిన బాటసారులు

పిచ్చిమొక్కలు తీయిస్తున్న సర్పంచ్ జోగు వజ్రమ్మ రామకృష్ణ

కేశంపేట ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామం నుండి మండల కేంద్రమైన కేశంపేటకు వెళ్లే ప్రధాన రహదారికి రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు రోడ్డుపై వెళ్లే బాటసారులకు ఇబ్బందులు కలిగించే విధంగా పెరగడంతో బాటసారులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన చౌలపల్లి గ్రామ సర్పంచ్ జోగు వజ్రమ్మ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ం, చర్యలు చేపట్టారు.గ్రామ ప్రజలు, వాహనదారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పిచ్చి మొక్కలను తొలగించి రహదారిని శుభ్రపరిచారు. దీంతో అటుగా వెళ్లే బాటసారిలు మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం కు, సర్పంచ్ వజ్రమ్మకు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ వార్డ్ సభ్యులు జల్లెల శీను తదితరులు పాల్గొన్నారు.

సతీష్ నాయర్ గురు స్వామి ద్వితీయ వర్ధంతి

కేశంపేట ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కేశంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బ్రహ్మశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు.గురుస్వామి చూపిన సేవా మార్గాన్ని అనుసరించాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని

సతీష్ నాయర్ గురు స్వామికి నివాళులర్పిస్తున్న సేవా సమితి సభ్యులు

సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేసి గురుస్మరణను గౌరవంగా నిలిపారు.ఈ కార్యక్రమంలో మండల అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గురుస్వాములు ప్రభాకర్ రెడ్డి, జాంగిర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, పాండు, జగదీశ్వర్ రెడ్డి, యుగేందర్, గోపాల్, నక్క మహేష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, రమణ, రాజు, యాదగిరి, చింటూ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గురుస్వామికి నివాళులు అర్పించారు.

వేగవంతంగా నర్సరీ పనులు

నర్సరి పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

కుల్కచర్ల,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: గ్రామానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ రవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఘనపూర్ గ్రామ పంచాయతీలో నర్సరి పశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తాగు నీటి సమస్య తలెత్తకుడి చర్యలు చేపడుతునట్లు తెలిపారు ప్రజాసమస్యల పరిష్కా రానికి నిరంతం కృషి చేస్తాన్నారు .పెడింగ్‌లో ఉన్న పనులను దశల వారిగా అన్నిపూర్తి చేస్తామని పేర్కొన్నారు.గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమనిఅన్నారు.

మస్జీద్‌లవద్ద వీధిదీపాలు ఏర్పాటు చేయండి

రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ కమీషనర్‌కు వినతి

మున్సిపలికమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

షాద్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : షాద్‌నగర్, ఫరూక్ నగర్ ముస్లిం మైనారిటీ సభ్యులు ఈ నేల 19 వ తేది నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో షాద్‌నగర్, ఫరూక్‌నగర్‌లో గల మస్జీద్ ల వద్ద విధి దీపాలు ఏర్పాటు చేయాలనీ అలాగే కాలనీ లలో పరిశుభ్రత చేయాలనీ మరియు కొన్ని కాలనీ లలో నీళ్ల సమస్య ఉన్నది కాబట్టి నీళ్లు రాని సందర్భంలో వాటర్ ట్యాంకర్ లను ఏర్పాటు చేయాలనీ షాద్ నగర్, ఫరూక్ నగర్ ముస్లిం మైనారిటీ నాయకుల అధ్యర్యంలో మున్సిపల్ కమీషనర్ సునీతరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ముస్లిం మైనారిటీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మహమ్మద